


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 15 ఫిబ్రవరి 2025

# పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలో 10 /10 జిపిఏ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలి,
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి,
- పాఠశాలల ప్రత్యేక అధికారులు. విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికన్ఫరెన్స్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలోని ఆయా మండలాల ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న ఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు 10 /10 జీపీఏ మార్కులు సాధించేలా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆయా పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టీచర్ను ఏర్పాటుచేసి వారి వెనుకబాటుకు గల కారణాలను విశ్లేషించి వారి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఆయా మండల పరిధిలో ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన స్నాక్స్ సందేల చర్యలు తీసుకోవాలన్నారు ఆయా పాఠశాలలో సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 8లో



# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ఆయుధ పరిజ్ఞానం అవసరం : సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ





మిగతా 5లో

# స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు

## అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలి:జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

- కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి.
- ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామాగ్రికి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలి. విద్యాశాఖ పై కలెక్టర్ సమీక్ష.
- పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.
- ఇది పరీక్షల సమయం..కష్టపడి చదవాలి... జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి విద్యార్థులకు సూచించిన కలెక్టర్.



మిగతా 5లో

# స్థానిక సంస్థల ఎన్నికలకు వణుకుతున్న హస్తం

## : రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్



రాయికోడ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం బీసీ రిజర్వేషన్ అంటూ కొత్త డ్రామా.స్థానిక సంస్థల ఎన్నికల నుండి తప్పించుకోవడానికి బీసీ కులగణనని సాకుగా చూపుతున్న సీఎం. రేవంత్ రెడ్డి సర్కార్.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఊరురా పెరుగుతున్న వ్యతిరేకత, ఎక్కడికక్కడ నాయకులను నిలదీస్తున్న ప్రజలు.రైతులు తిరగబడతారనే అనుమానంతో రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన చివరి నిమిషంలో రద్దు.దారుణంగా ఓడిపోతారని సీఎంకు. సమాచారం ఇచ్చిన ఇంటిలిజేన్స్.ఎన్నికల్లో గెలవడానికి నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ. నేడు తీవ్రమైన ప్రజాగ్రహానికి గురవుతుంది. పట్టుమని 18 నెలలు నిండని కాంగ్రెస్ ప్రభుత్వం మీద రైతులు దాడికి కూడా వెనకడట్లేదు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పిన ముఖ్యమంత్రి, వాటిలో సగం గ్యారంటీలను కూడా పూర్తి చేయలేదు. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికే రైతుల జీవితం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దుర్భరం అయింది. రైతు భరోసా జాడలేదు. వడ్ల బోనస్ బోగస్ అయింది. రుణమాఫీ అయితే కనీసం 30% కూడా అవ్వలేదు అని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భరోసా అనే హామీలు అయితే అడ్రస్ లేవు. ఉన్నది పాయె. ఉంచుకున్నది పాయె అన్నట్టు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం నీళ్లు కూడా రైతులకి అందట్లేదు. మొన్నటికి మొన్న ఊర్లలో గ్రామసభలు నిర్వహిస్తే, ప్రజలు కాంగ్రెస్ నాయకుల మీద దాడి చేసిన సంఘటనలు మళ్ళీ జరిగే అవకాశం ఉందని, ఊర్లలో కాంగ్రెస్ క్యాడర్ బయట తిరగాలంటేనే భయపడుతున్న పరిస్థితి కనబడుతుంది. ఈ ప్రజాగ్రాహాన్ని చల్లర్చడానికే హడావిడిగా మొదలుపెట్టిన రైతు భరోసా కూడా రుణమాఫీ లాగానే వివాదస్పదం అయింది. చాలా చోట్ల రైతు భరోసాలో కోతలు పెట్టరని రైతులు మళ్ళీ నిరసన బాట పట్టారు. తలాతోక లేని పథకాల్ని పెట్టడం ఒక ఎత్తు అయితే ఉన్న పథకాలను కూడా సరిగ్గా అమలుచేయలేని కాంగ్రెస్ చేతకానితనం గురించి ఎంత చెప్పిన తక్కువే. కులగణన పేరిట కొత్త రాజకీయనికి తెర తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కులగణన సర్వేలో బీసీ జనాభాని తక్కువ చేసి చూపించి చేతులు కాల్చుకున్నారనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అద్భుతంగా జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రిపోర్ట్ కి తిరుగులేదని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5.5 శాతం బీసీ జనాభా ఎలా తగ్గిందో చెప్పాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదియడంతో ప్రభుత్వం ఆత్మ రక్షణలో పడింది. బీసీ కూల సంఘాలు కూడా కులగణన లెక్కల మీద అనుమానం వ్యక్తం చేయడంతో పాటు కులగణన రిపోర్ట్ ని బహిరంగంగాచించి కాల్చి నిరసనలు తెలిపారు.ఇదే అదునుగా భావించిన రేవంత్ రెడ్డి కులగణన ఇంకా పూర్తి కాలేదని, ఇంకా కొన్నిరోజులు పాల్గొన్నవచ్చని యూటర్న్ తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు అమలు పూర్తి అయ్యాకనే ఎన్నికలు ఉంటాయని పరోక్షంగా వెల్లడించారు. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లుని ప్రవేశపెట్టి, ఆమోదించి బిల్లుని కేంద్రంపై పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. పైకి బీసీ రిజర్వేషన్స్ చెపుతున్నప్పటికి, కాంగ్రెస్ మీద ప్రజలకు ఉన్న తీవ్ర అసంతృప్తి వల్లనే స్థానిక సంస్థల ఎన్నికలని వాయిదా వేశారని కాంగ్రెస్ పార్టీలో చర్చలు మొదలైయ్యాయి. రెండు రోజుల క్రితం వరంగల్ పర్యటన సిద్ధమైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనకి రైతుల నుండి దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతోనే చివరి నిమిషంలో రద్దు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కుదేలైపోవడం ఖాయం అని, రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ తెలియజేసారు.

# ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికులకు ఘనంగా నివాళి

సంగారెడ్డి మేజర్ న్యూస్....ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికులకు ఘనంగా నివాళి అర్పిస్తూ సంగారెడ్డిలో సంయుక్త స్కూల్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు..ర్యాలీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు... జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు..ఈ ఘటన జరిగి ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా వారిని స్మరించుకున్నారు.జవాన్ల అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనిదని చింత ప్రభాకర్ అన్నారు...కార్యక్రమంలో మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, కూన వేణు, శ్రీధర్ మహేంద్ర, ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు సంయుక్త స్కూల్ సిబ్బంది ఉన్నారు.



# రామాయంపేటలో భారీ ర్యాలీ. ఘనంగా బోనాలు

**- టిఆర్ఎస్ నేతలకు కండువాలు కప్పి - పార్టీలోకి స్వాగతం పలికిన మైనంపల్లి హనుమంతరావు.. - పార్టీ పటిష్టతకు అందరూ కృషి చేయాలి.. - సుమారు 1000 మంది చేరికా . స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : మైనంపల్లి హనుమంతరావు పిలుపు**

రామాయంపేట రామాయంపేట పట్టణములో శుక్రవారం రాత్రి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు.. మహిళల బోనాలు, యువకుల నృత్యాలు, పాటలతో సిద్దిపేట క్రాస్ రోడ్డు కాంగ్రెస్ పార్టీ జెండాలతో మారుమో గిపోయింది. సుమారు వెయ్యి మంది వరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ లు ర్యాలీ వద్దకు చేరుకున్నారు. వెంటనే వారు ఓపెన్ టాప్ జీపు పైకి ఎక్కి కార్యకర్తలకు, నాయకులకు అభివాదం చేశారు.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఏఎంసీ చైర్మన్ సరాపు యాదగిరి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్



గజవాడ నాగరాజు గుప్తా లకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ ర్యాలీ సిద్దిపేట క్రాస్ రోడ్డు తల్లి తెలంగాణ విగ్రహం నుండి బయలుదేరి ఆర్టీసీ బస్టాండు, మెదక్ క్రాస్ రోడ్డు మీదుగా బాలాజీ ఫంక్షన్ హాల్ కు చేరుకుంది.. అక్కడ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ పార్టీ కండువాలను మైనంపల్లి హనుమంత రావు కప్పరు... అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయంపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు



తెలియజేశారు,, రామాయంపేట మండలంలో కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కలిసిపోయి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్లో చేరిన వారు తనకు సుపరిచితులే నని, కాంగ్రెస్ పార్టీకి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో దుబ్బాక నియోజకవర్గం నాయకులు చెరకు శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ కార్య దర్శి చౌదరి సుప్రభాత రావు, వై రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, అల్లాడి వెంకటి, దేవుని రాజు, చిలుక గంగాధర్ , చింతల యాదగిరి, సరాపు శ్యామ్ కుమార్,అనిల్, చింతల స్వామి, మధునాల స్వామి గౌడ్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, సుంకోజు దామోదర్ రావు, సంతోష్, చప్పేట ముత్యంరెడ్డి, రావి పల్లి అమర సేవా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కొమ్మాట సత్యనారాయణ మధుసూదన్ రెడ్డి, బండారి మహేందర్ రెడ్డి, జిట్టి మారుతి, పంజ మహేందర్, నసీరుద్దీన్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎదుకని వెంకటేశం, తీగల రాజేందర్ గౌడ్ యాదగిరి రవీందరరెడ్డి తో పాటుగా పలువులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేసిన

## : మాజీ కౌన్సిలర్ మట్ట మల్ల రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లో చెల్లాపూర్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి చేతుల మీదుగా ఎం పి రఘునందన్ రావు సహకారంతో కాపుర బోయిన నర్సింలు కుమారునికి సీ.ఎం రిలీఫ్ ఫండ్ 8.40.000/ఎనమిది లక్షల నలబై వేల రూపాయల చెక్కును అందజేశారు. పదవులు శాశ్వతం కాదు. ప్రజా సేవే లక్ష్యం అని వార్డు మాజీ కౌన్సిలర్ మల్లారెడ్డి అన్నారు. నర్సింలు కుమారుడు అభిలాష్ కి దాదాపుగా 20 లక్షల రూపాయలు ఖర్చు అవడం చాలా బాధాకరం అన్నారు. ఎవ్వరికి ఇలాంటి పరిస్థితిరాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒగ్గు తిరుపతి. 44వ బూత్ అధ్యక్షులు ఆకుల నరేష్ శ్రీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పాత కార్యాలయం ముందు గల మహాత్మ గాంధీ ప్రధాన చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సీఐ రవీందర్ రెడ్డి సూచన మేరకు ఎస్సై దశరథ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దశరథ్ హెచ్చరించారు. కాగా తనిఖీల్లో ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జోరుగా ఆస్తి పన్ను వసూలు

## రాష్ట్రంలోనే 8వ స్థానంలో బొల్లారం మున్సిపాలిటీ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ఆస్తిపన్ను వసూళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి సూచనతో అధికారులు సిబ్బంది పన్ను వసూళ్ల ప్రక్రియలో ముందుకు సాగుతున్నారు. మొత్తం 16 కోట్ల 19 లక్షల రూపాయల డిమాండ్ కు గాను 10 కోట్ల 54 లక్షల రూపాయలు ఇప్పటివరకు వసూలు చేయడం జరిగిందని ఆర్వో నర్సింలు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా ఏర్పడి పన్ను వసూళ్లు చేపట్టారు. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్లు చేపడుతున్నట్లు తెలిపారు. దాదాపు 65% శాతం పన్ను వసూలు జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఆస్తి పన్ను వసూళ్లలో బొల్లారం మున్సిపాలిటీ 8వ స్థానంలో ఉందన్నారు. గృహ యజమానులు, పారిశ్రామికవేత్తలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేత



మేజర్ న్యూస్,నంగునూర్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నంగునూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ శుక్రవారం కలిశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా కృషి చెయ్యాలని గాంధీ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, యండి ఇమ్రాన్ కు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి చైత్యన్యం చేయాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చెయ్యడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు వెళ్ళుతున్నదని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాల్లో కాంగ్రెస్ అభిమానుల గెలుపుకోసం పని చెయ్యాలని సూచించారని ఎండి ఇమ్రాన్ తెలిపారు.

## దేవి భాగవత పురాణ ప్రవచనం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కోటి బిల్వ లింగేశ్వర మఠం గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ రోజు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి సానిధ్యమున కోటి బిల్వ లింగేశ్వర మహాస్వామి రుద్రాభిషేకం చండీ హవనము మహా మంగళహారతి , తదుపరి సాయంకాలం డాక్టర్ మహంతయ్య స్వామి తెలంగాణ రాష్ట్ర వీరసేవ ఆగమ సలహాదారు వారిచేత శ్రీ దేవి భాగవత పురాణ ప్రవచనం నిర్వహించినట్లు అర్చకులు జంగం మహేష్ స్వామి అన్నారు. డాక్టర్ మహంతయ్య స్వామి దేవి భాగవత పురాణంలో అమ్మవారి యొక్క వైశిష్ట్యాన్ని , తత్వాన్ని ఎంతో అద్భుతంగా వర్ణించి వివరించి భక్తులకు తెలియజేశారని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం చౌకీమట్టం అధ్యక్షులు చీల మల్లన్న, కోశాధికారి పులు మామిడి వీరేశం, తుమ్మలపల్లి శంకర్, శాంతప్ప, సంగమేశ్వర్ సమాజ సభ్యులు మరియు మహిళా మణులు భక్తులు పాల్గొన్నారు. ప్రవచన అనంతరం మహా మంగళహారతి మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



మిరుదొడ్డి , మేజర్ న్యూస్: పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటేనని జిల్లా అధ్యక్షులు కూరెల్లి జశ్వంత్ రెడ్డి అన్నారు.భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు సత్తు రాజిరెడ్డి జిల్లా సేంద్రియ వ్యవసాయ ప్రముఖ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వజ్జపల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మేద విద్యాలయం ఆవరణలో మండల సమావేశం నిర్వహించారు. రైతులు అందరూ హాజరై మండలంలోని వివిధ అంశాలపై సాగునీరు, విద్యుత్ ,రెవెన్యూ సమస్యలు, నకిలీ విత్తనాలు అధిక ధరలకు అమ్మకం నివారణ గురించి, చర్చ జరిగింది. మండలంలో మిడిల్ పోల్స్ సమస్య ఉందని మండల ఇన్చార్జి జిల్లా సేంద్రియ వ్యవసాయ ప్రముఖ్ సత్తు రాజిరెడ్డి చెప్పగా, అవి సాధించే ప్రయత్నం చేస్తున్నామని, కరెంటు కష్టాలు, వాటిని మన సంఘం తరఫున అధిగమించిన తీరును జిల్లా అధ్యక్షులు వివరించారు. జిల్లా కార్యదర్శి చేపూరి చంద్రాగౌడ్ మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ తీరాలంటే మండల పరిధిలోగల గ్రామాలన్నింటిలోనూ గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో వేసి రైతులందరూ ఐక్యతగా సమస్యలను పరిష్కారించుకునేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మండల కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ అండగా ఉండి సమస్యలు తీరడానికి ముందు వరసలో ఉండి కృషి చేస్తామని జిల్లా ఉపాధ్యక్షులు పూసల నగేష్ చెప్పారు . ఇదే విధంగా ప్రతి మండలంలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని దీనికి ప్రతి మండల అధ్యక్షులు కార్యదర్శులు సన్నద్ధం కావాలని అన్నారు.ఆయా మండలాలలో మిగిలిన గ్రామ కమిటీల ఎన్నికలు పూర్తి చేయాలని సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా మండలాల బాధ్యులకు లేదా జిల్లా బాధ్యులకు తెలియజేయాలని తెలిపారు.

## ఘనంగా దత్త డయాగ్నస్టిక్ 6 వ వార్షికోత్సవ వేడకలు

### - దత్త డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### - రక్తదానం మహా దానం ఎమ్మెల్సీ యాదవరెడ్డి





గజ్వేల్ మేజర్ న్యూస్: రక్తదాన మహాదానమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో దత్త డయాగ్నస్టిక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాతల ద్వారా రక్తాన్ని సేకరించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఐఎంఏ గజ్వేల్ ప్రెసిడెంట్ నాగమున్నయ్య,డాక్టర్ లింగం మాట్లాడుతూ రక్త దానం మహా దానం అని, ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు అని రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారమవుతామని, రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ బి సుజాత సాయి దంపతులను అభినందించారు. ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలని, దత్త డయాగ్నస్టిక్ సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ బాబు, , 18 వ వార్డు సభ్యులు, దత్త డయాగ్నస్టిక్ సిబ్బంది, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి పలువురికి ఆహ్వానం



రామాయంపేట మేజర్ న్యూస్ : లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ కు మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డికి, మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగిందని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దయాకర్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల కొండాపూర్ శివారులో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆదివారం రోజు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జరుగునని సోమవారం ఎడ్లబండ్లు తిరుగునని అన్నారు. ప్రతి సంవత్సరము మాఘ మాసం నెలలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు . బైండ్ల వారి ఆట పాటలతో డప్పు చప్పులతో భారీ ఎత్తున ఊరేగింపు తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు, కల్వకుంట పిఏసిఎస్ డైరెక్టర్ మహిపాల్, వార్డ్ మెంబర్ అక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు పేదవారు కావచ్చునేమో విద్యార్థులు సంపన్నులు మెట్టివేషనల్ స్పీకర్ చంటి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్. మైనారిటీ బాలికలకాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ మరియు కెరీర్ గోల్స్ మీద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మోటివేషనల్ స్పీకర్ చంటి పాల్గొన్నారు ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ తల్లిదండ్రులు పేదవాళ్లు కావచ్చునేమో కానీ చదువుకునే విద్యార్థులు పేదవాళ్లు కాదు సంపన్నులు విద్యార్థులు చదువుకునే చదువుతో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంపన్నులు కావడానికి ఒకే ఒక ఆయుధం చదువు అని తెలియజేశారు నేడు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్యతో కార్పోరేట్ స్థాయిని విద్యనుఅందిస్తున్నారు అని కుల మత విభేదాలు లేకుండా మైనారిటీ పాఠశాలల నిర్వహిస్తూ సమానత్వం విద్యను అందిస్తున్నారని తెలియజేశారు. చదువులో సరిగా రాణించలేకపోతున్నా మనీ తల్లిదండ్రులు మందలించారు అని ఉపాధ్యాయులు దండించారు అని చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని తెలియచేశారు కాలేజీ జూనియర్ లెక్చరర్ ప్రియదర్శిని మాట్లాడుతూ ఈరోజు మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారు అని మీరు ఎంచుకున్న ఆశయాన్ని సాధించే వరకు కష్టపడాలని తెలియజేశారు మీ తల్లిదండ్రులు అనేక ఆశలు పెట్టుకుని మిమ్మల్ని దూరంగా హాస్టల్స్ లో ఉంచి చదివిస్తున్నారని వారి ఆశలని నెరవేర్చే విధంగా చదువుకోవాలి తప్ప వారిని నిరాశ పరచకూడదు చిన్నచిన్న క్షణికావేశాలతో జీవితాలని పాడు చేసుకోవద్దని తెలియజేశారు ఒకప్పుడు ఆడపిల్ల పుడితే అదృష్టం అన్నారు ఇప్పుడు ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావిస్తున్నారు ఆడవాళ్లు వ్యక్తులు కాదు శక్తులుగా మారాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాలేజీ కో ఆర్డినేటర్ ఉపాధ్యాయినీలు జూనియర్ లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మా ఫంక్షన్ హాల్లో సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు నారాయణఖే నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ మరియు దేవిదాస్ మహారాజు మరియు కారుబారి పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

✦ ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు.
మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య




చేర్యాల మేజర్ న్యూస్.: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట హైస్కూల్లో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు చక్కగా బోధించారు. పాఠశాల ఇన్చార్జి తాటికొండ వెంకటేశ్వర్లు గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇంచార్జ్ తాటికొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని ఇది వారి భవిష్యత్తుకు ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలో ఒదిగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు టి కిషన్ గారు వ్యవహరించారు. ప్రథమ స్థానం హిందీ సబ్జెక్టు మానస ద్వితీయ బహుమతి హానిపు మ్యాస్ లో తృతీయ బహుమతి సాంఘిక శాస్త్రంలో కే నవ్య బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో నాయి బ్రాహ్మణలకు కంటి అద్దాలు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి సహకారంతో లైన్స్ క్లబ్ సౌజన్యంతో గురువారం నాయి బ్రాహ్మణలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన సందర్భంగా అవసరమైన పేదవారైన నాయీబ్రాహ్మణులకు తమ స్వంత ఖర్చులతో కంటి అద్దాలను తయారు చేయించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాధితులకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో లైన్స్ క్లబ్ చైర్మన్ వెంకట్ రావు టీచర్ లైన్స్ క్లబ్ బాధ్యులు మన్మధ కిషోర్ టీచర్ చంద్రశేఖర్ ఆచార్య హమీద్ టీచర్ మల్లేశం కల్లు గీత కార్మికులు జిల్లా ఉపాధ్యక్షుడు అంజా గౌడ్ నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా కోఆర్డినేటర్ నరేందర్ నాయీబ్రాహ్మణ సోదరులు సాయిలు రాములు గణపతి, లక్ష్మయ్య, రాజ్ బాలరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

## - ముందస్తు చర్యలు చేపడుతున్న ఎస్సై మహమ్మద్ గౌస్




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల పోతంశెట్టిపల్లి వన దుర్గ భవాని ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు ఒకవైపు ఆర్టీసీ బస్సు స్టాప్ గురించి మరియు ఏడుపాయల జాతరకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ గురించి పకడ్బందీ ఏర్పాట్లు చేయిస్తున్న కొల్చారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఈ ఏడుపాయల వనదుర్గ భవాని జాతరకు చాలా చోట్ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తూపోతుంటారు ఇప్పుడు రాబోయే ఏడుపాయల జాతర దృష్టిలో ఉంచుకొని జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు ఈ మధ్యనే ఏడుపాయల వనదుర్గ ఆలయానికి వచ్చే దారిలో సిసి కెమెరాలు బిగించడం జరిగింది జాతరకు వచ్చే భక్తుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు మరియు అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు వనదుర్గ భవాని ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్నటువంటి షాపింగ్ వారికి సూచనలు ఇస్తూ షాప్ ముందు వాహనాలు నిలిపి జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గెస్ట్ హౌస్ రెస్ట్ హౌస్ ఓనర్లకి వచ్చే భక్తుల దగ్గర అన్ని ఆధారాలు తీసుకొని రూములో అద్దెకు ఇవ్వాలని తెలియజేశారు ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదలని జెసిబి సహాయంతో చదును చేస్తున్నారు భక్తులకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్.

# ఎకరం పంటను కూడా ఎండనివ్వం

## - నల్లవాగు ప్రాజెక్ట్ నీటి నిల్వను పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ నీటి నిల్వను గురువారం ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల. సంజీవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు తై బందు చేసిన ప్రకారం రతడి పంటలకు నీరు అందిస్తున్నాము అన్నారు ఎక్కడ కూడా ఒక్క ఎకరం జొన్న పంట ఎండకుండా రైతులకు పంట చేతికి వచ్చే వరకు నీటిని అందివ్వాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపతి కాబట్టి ఒకే దాపా లో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు రైతులు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా వీర జవాన్లకు నివాళి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ మల్లన్న బస్తీ'లోని బొల్లారం పబ్లిక్ స్కూల్ లో పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్ల చిత్రపటాలకు పాఠశాల యాజమాన్యంతో కలిసి మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... పాక్ ముష్కరుల దాడిలో 40 మంది జవాన్లను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. దాడి జరిగి 6 సంవత్సరాలు గడిచిందన్నారు. అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజు, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# కరకపట్ల గ్రామాన్ని సందర్శించిన మర్కుక్ ఏఎస్ఐ అమృత్



మర్కుక్ మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని మర్కుక్ ఏఎస్ఐ అమృత్ శుక్రవారం సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి అని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ఆయుధ పరిజ్ఞానం అవసరం

## : సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

## ● జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

నంగునూరు మేజర్ న్యూస్: పోలీసుల విధి నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆయుధ పరిజ్ఞానం అవసరమని సిద్ధిపేట పోలీసు కమిషనర్ అనురాధ అన్నారు. శిక్షణలో భాగంగా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్ లో పోలీస్ అధికారులకు 9 ఎం ఎం పిస్టల్, ఇతర ఆయుధాలతో శుక్రవారం ఫైరింగ్ చేశారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ వెపన్స్ తో ఫైరింగ్ ప్రాక్టీసు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఫైరింగ్ చేస్తున్న అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది ఫైరింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి. అనురాధ యం.పీ 5 రైఫిల్, గ్లాక్ పిస్టల్ తో ఫైర్ చేశారు. అనంతరం పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడమే కాక వారు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పిస్తారని అని తెలిపారు. దీనివల్ల పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదు-ర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, నైపుణ్య అభివృద్ధి తదితర అంశాలపై పోలీసులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం తో పాటు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణలో నేర్పించిన మెళకువలను శ్రద్ధతో



అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని సూచించారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని అభినందించారు. వారి త్వరలో రివార్డుతో పాటు అవార్డు ఇస్తామన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇనస్పెక్టర్లు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రంజిత్, బాలకృష్ణ, సాయి చరణ్, నిరంజన్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేశారు. ఫైరింగ్ ప్రాక్టీస్లో పాల్గొన్న ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, సతీష్, పురుషోత్తం రెడ్డి, సుమన్ కుమార్, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ దామోదర సంజీవయ్య జయంతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: స్వతంత్ర భారతంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడిగా పరిపాలనా దక్షుడిగా పేరు పొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా మహనీయుడికి గాంధీభవన్ లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్ పాతూరి వెంకటస్వామి గౌడ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు రాయపోలు మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్ దౌల్తాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు

## అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలి:జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

● కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి. ● ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామాగ్రికి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలి. ● విద్యాశాఖ పై కలెక్టర్ సమీక్ష. ● పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి. ● ఇది పరీక్షల సమయం..కష్టపడి చదవాలి... జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి విద్యార్థులకు సూచించిన కలెక్టర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డి సి ఈ బి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను



ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చుచేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మె-యింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవితంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువుకునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్



ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం టేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు



చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### : జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి అన్నారు. శుక్రవారం ఐసీసీ లోని సమావేశ మందిరం లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బస్సు లు,వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్, సంగారెడ్డి డిఎస్పి సత్తి గౌడ్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, వైద్య శాఖ, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రైవేటు కళాశాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

### - ఆలోచింపజేసిన దేశ, విదేశీ నిపుణుల ప్రసంగాలు
### - భవిష్య సవాళ్లపై లోతైన అవగాహన

పటాన్ చెరు మేజర్ న్యూస్: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగియడమే గాక, ప్రపంచ ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో చెరగని ముద్ర వేసింది.డాక్టర్ రెడ్డీస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు, కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్ సీవో) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ తదితరులు ఈ సదస్సును ప్రారంభించారు. వారి స్ఫూర్తిదాయకమైన మాటలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులు, పరిశోధకులను ఒకచోట చేర్చిన వేదికగా నిలిచాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఔషధ, ఆరోగ్య శాస్త్రాల అభివృద్ధి చెందుతున్న అంశంపై లోతైన అవగాహన అందించిన ప్రముఖ వక్తలకు ఆతిథ్యం ఇచ్చింది. తొలిరోజు డాక్టర్ రెడ్డీస్ సీనియర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమళ్ మిశ్రా, నైపర్ హైదరాబాద్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నందూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు వినోద్ కుమార్, రాజ్ కుమార్, క్రొయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ ఆలోచింపజేసే ప్రసంగాలు చేశారు. రెండు రోజు కూడా ఇదే ఒరవడి కొనసాగింది. మలేషియాలోని ఐఎంయూ వర్సిటీకి చెందిన డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, బిట్స్ పిలానీకి చెందిన ప్రొఫెసర్ అనిల్ కుమార్, అమెరికాలోని చాప్ మన్ వర్సిటీ ప్రొఫెసర్ కెపరాంగ్, శ్రీలంకలోని వాయంబా విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ ఎస్.జీవతయపరన్, కాలిఫోర్నియాలోని సైటెక్స్ థెరప్యూటిక్స్ నుంచి డాక్టర్ రాఘవ శ్రీరమణేని నేతృత్వంలో ఆకర్షణీయమైన చర్చలు జరిగాయి. ఇక చివరి రోజున, ఈ సదస్సు ఐఈఎఫ్ఆర్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఉదయ్ సక్సేనా, ఎన్వేద థెరప్యూటిక్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీకాంత్ రామచంద్రన్, దక్షిణ కొరియా నుంచి ప్రొఫెసర్ గంగరాజు గెడ్డా, పూణే నుంచి ప్రొఫెసర్ చిన్మోయ్ పాత్రా వంటి ప్రఖ్యాత నిపుణులు ఆరోగ్య సంరక్షణ, ఔషధ ఆవిష్కరణల భవిష్యత్తుపై అద్భుతమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఈ సదస్సు నిర్వాహకుడు డాక్టర్ ప్రతీక్ పాఠక్ మాట్లాడుతూ, ఇందులో 60కి పైగా మౌఖిక ప్రదర్శనలు, వందకు పైగా పోస్టర్ ప్రదర్శనలు, 15 మంది



నిపుణుల ఉపన్యాసాలు జరిగినట్టు తెలిపారు. విద్యా, శాస్త్రీయ అంశాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. ప్రపంచ జ్ఞాన సమ్మేళనంగా నిలిచిన ఈ సదస్సులో అమెరికా, క్రోయేషియా, మలేషియా, శ్రీలంక, దక్షిణ కొరియా, భారతదేశం నుంచి విభిన్న శ్రేణి వక్తలు పాల్గొన్నారని డాక్టర్ ప్రతీక్ తెలిపారు. మూడు వేర్వేరు దేశాలతో పాటు మనదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి 450 మంది హాజరైన ఈ సదస్సులో ఆరోగ్య సంరక్షణ, ఔషధ పురోగతిపై సార్వత్రిక ఔచిత్యాన్ని, పెరుగుతున్న ఆసక్తిని నొక్కి చెప్పిందన్నారు. ఈ అంతర్జాతీయ సహకారం గొప్ప చర్చలు, కొత్త ఆలోచనలు, పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించే సవాళ్లు, అవకాశాల గురించి లోతైన అవగాహనను పెంపొందించినట్టు పేర్కొన్నారు. అంతేగాక, జ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలోచనల మార్పిడికి, ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించే సహకారాలను పెంపొందించడానికి ఒక పరివర్తన వేదికగా తోడ్పడినట్టు ప్రతీక్ వివరించారు. ఈ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్ విజేతలకు బహుతులు, వారిని ఎంపిక చేసిన ప్యానల్ కు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి
### ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ రెడ్డి



గజ్వేల్ మెజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాంధీభవన్ లో ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసి, అమరవీరుల స్థూపం నుండి గాంధీభవన్ వరకి జరిగిన ర్యాలీలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేన రెడ్డి, ఇండియన్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రవణ్ రావు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, గుర్రం శ్యాంసుందర్ రెడ్డి గజ్వేల్ యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్, శ్రవణ్ రెడ్డి, మహబూబ్, ముకుంద్ రెడ్డి, కార్తీక్, ప్రశాంత్, నాగరాజ్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదహారుతాల జోలికి వెళ్లొద్దు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా

గజ్వేల్ మేజర్ న్యూస్: గజ్వేల్ మండలంలోని పిడిచేడ్ గ్రామాన్ని సందర్శించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నార ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.



## యువతి అదృశ్యం

రేగోడు మేజర్ న్యూస్: యువతి అదృశ్యమైన సంఘటన మండల కేంద్రమైన రేగోడు లో చోటుచేసుకుందని ఎస్సై పోచయ్య శుక్రవారం తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం రేగోడు గ్రామానికి చెందిన గోండ్ల లక్ష్మి కూతురు గోండ్ల నవ్య (19) గురువారం సాయత్రం నుండి కనబడుటలేదని తల్లి పిర్యాదుచేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకి తెలిసిన వారు పోలీస్ స్టేషన్ ఫోన్ నంబరు 8712657926 కు కాల్ చేసి తెలుపగలరని ఎస్సై పేర్కొన్నారు.



## మానవత్వం చాటుకున్న చేర్యాల సీఐ ఏల్. శ్రీను



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో,దానంపల్లి గ్రామానికి చెందిన బండి కనకయ్య శుక్రవారం తన పని నిమిత్తం చేర్యాలకి రాగా పోలీస్ స్టేషన్ ఎదురుగా రెండు బైక్ లు ఢీకొనడంతో కనుకయ్యకు తీవ్ర గాయాలు కావడంతో ఇది గమనించిన చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను గారు గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆటోను ఆపి అందులో ఎక్కించి చికత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పెద్దవాగులో మృతదేహం లభ్యం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని దూబగుంట పెద్దవాగులో ఓ వ్యక్తి శవం లభ్యమైన సంఘటన కలకలం రేపింది. శుక్రవారం బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన గౌతమ్ గైక్వాడ్ (38) అనుమానాస్పద స్థితిలో దూబగుంట పెద్దవాగులో శవమై తేలాడు. శవాన్ని చూసిన గ్రామస్తులు ఉలిక్కిపడి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరిన పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చూడగా జేబులో దొరికిన డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మృతుడు మహారాష్ట్రకు చెందిన గౌతం గైక్వాడ్గా గుర్తించారు. మృతి పై అనుమానాలు వ్యక్తం చేస్తూ విచారణ చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుని ఆచూకీ తెలిసినవారు బొల్లారం పోలీస్ స్టేషన్లో ఫోన్ నంబర్ 8712656729,8712661841 సంప్రదించాలని సిఐ తెలిపారు.

## కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ద్వారా విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం ముస్త్యాల గ్రామం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులను కోల్పోయిన పేద విద్యార్థులకు కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ట్రస్టు ద్వారా వీరికి తెల్ల స్కూల్ యూనిఫాం దుస్తులను సేవా భావంతో ట్రస్టు అధ్యక్షులు కొంగరి వెంకట మావో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల సమక్షంలో శుక్రవారం రోజున అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఈ పేద విద్యార్థులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పట్టుదలతో బాగా చదివి క్రమశిక్షణను అలవర్చుకుంటూ ముస్త్యాల పాఠశాలకు, చదువు చెప్పే గురువులకు, మిమ్ములను కన్న తల్లిదండ్రులకు, మంచి పేరు తేవాలని సమాజంలో మంచి గౌరవంతో ఉత్తములుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపాక కుమార్, గుండ్ర రవీందర్, కొంగరి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దోపిడీ, దుర్మార్గ పాలన కొనసాగుతోంది


## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి : పట్టబద్ధులు, టీచర్లు సమావేశంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, రఘునందన్ రావు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దోపిడీ, దుర్మార్గ పాలన కొనసాగుతోందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కంది శివారులోని శ్రీ లక్ష్మీనరసింహ కన్వెన్షన్ లో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓటర్ల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్యలను గెలిపించాలని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకి సీఎం మారారే తప్ప, రాష్ట్రంలో ఇంకేం మారలేదని వ్యాఖ్యానించారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై అప్పుడే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో దోపిడీ, దుర్మార్గ పాలన కొనసాగుతోందని అన్నారు. మండలిలో ప్రజల గొంతుక వినిపించేది ఒక్క బీజేపీయేనని అన్నారు. బీఆర్ఎస్ పాలనపై పదేళ్లకు వ్యతిరేకత వస్తే.. కాంగ్రెస్ పై ఏడాదికే వ్యతిరేకత వచ్చిందంటే వారి పాలన ఎలా ఉందో అర్థం అవుతోందని అన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలుచేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారని తెలిపారు. హైదరాబాద్ లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, కేంద్రం పిఆర్సి ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజులలో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి



తెలంగాణలో ఉందన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టిపిసిలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వం అన్నారు. రాబోవు అన్ని ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయం అన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమేనన్నారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆశించిన స్థాయిలో పాలన సాగించడం లేదని అన్నారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ పోటీ చేసేందుకు భయపడిందని తెలిపారు. కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే మండలిలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావిస్తారని పేర్కొన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు బీజేపీ అభ్యర్థులు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజెపి నాయకులు, కార్యకర్తలు, పట్టబద్ధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పలుగురాళ్లగుట్ట రహస్యాలు ఏంటి



కొండాపూర్ మేజర్ : మండల పరిధిలోని తేర్పోల్. గోపులారం. మల్లేపల్లి. రెవెన్యూ శివారు ప్రాంతాలలోని పలుగు రాళ్లగుట్ట ఎవరి పాలాయే తేర్ పోల్ శివారులో 104 సర్వే నంబర్ లో సుమారు 55 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. మల్లేపల్లి శివారులో 104 సర్వే నెంబర్లో 46 ఎకరాల పట్టా భూమి కలదు రెండు గ్రామాల రెవెన్యూ శివారులోని పట్టా మరియు ప్రభుత్వ భూమి కలిపి అక్కడి ప్రజలు పలుగురాళ్లగుట్టగా పిలుచుకుంటారు. ఒకటే గుట్ట సగం ప్రైవేటు భూమి సగం ప్రభుత్వ భూమి ఎలా ఉందని సందేహాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉంది ఈ గుట్టలో విలువైన పలుగు రాయి ఉండడం వల్ల సుమారు 40 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారస్తులు మైనింగ్ వ్యాపారాన్ని మొదలుపెట్టారు. పలుగురాళ్ళను బ్లాస్టింగ్ చేసి గుట్టపైనే ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి రాళ్లను పొడిగా చేసి తీసుకెళ్లేవారు. రాళ్ల పొడి నుంచి దుమ్ము ద్వారా చాలామందికి టి బి వ్యాధి సోకి కార్మికులు చనిపోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి.. కాలక్రమేనా టెక్నాలజీ పెరిగి ఇస్నాపూర్ పాశమైలారంలో పరిశ్రమ ఏర్పాటు చేసి ఇక్కడి నుండి పలుగురాళ్ళను లారీల ద్వారా తరలించి పొడి చేసి పింగాణి పాత్రలు తయారు చేసే పరిశ్రమలకు అమ్మేవారు. గత పది సంవత్సరాల నుండి మిషనరీల ద్వారా బ్లాస్టింగ్ చేసి పెద్దపెద్ద రాళ్లను హిటాచీలు జెసిబి ల ద్వారా లారీలలో లోడింగ్ చేసి వివిధ పరిశ్రమలకు సప్లై చేసేవారు సుమారు పది ఎకరాల భూమిని మైనింగ్ ద్వారా అనుమతులు తీసుకొని ప్రైవేటు వ్యక్తులు మైనింగ్ వ్యాపారాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపారు.

### ◆ సగం ప్రభుత్వ భూమి సగం ప్రైవేట్ భూమి గా ఎలా మారింది ◆ మైనింగ్ గుంతలను పూడ్చేది ఎవరు ◆ మైనింగ్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి బలైన పలుగు రాళ్ల గుట్ట

చెర్ల గోపులారం గ్రామం పక్కనే ఈ గుట్ట కలదు నిబంధనల ప్రకారం 100 మీటర్ల లోపు గ్రామం ఉంటే ఎలాంటి బ్లాస్టింగ్ నిర్వహించరాదని ఉన్నప్పటికీ మైనింగ్ వ్యాపారస్తులు అక్రమంగా బ్లాస్టింగ్లు చేసి వ్యాపారాన్ని కొనసాగించడం వల్ల గ్రామంలో ఇండ్లపైన రాళ్లు పడి గోడలకు పగుళ్లు వచ్చి గ్రామస్తులకు ఇబ్బందులైన సందర్భాలు చాలా ఉన్నాయి. క్వారీ గుంతలు చాలా లోతుగా తీయడం వల్ల ప్రజలు ప్రమాదాల గురైన సంఘటనలు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. మైనింగ్ వ్యాపారస్తులు రాయిని తీసుకోవాలని నిబంధనలు ఉన్న మట్టిని కూడా అమ్ముకున్నారు. మైనింగ్ చేసి రాయిని తీసుకున్న తర్వాత మట్టిని పక్కన పోసి తమ లీజు ముగిసిన తర్వాత మళ్లీ ఆ మట్టితో క్వారీ గుంతలను పూడ్చేయాలని నిబంధనలు ఉన్న. ముగిసిన వెంటనే వ్యాపారస్తులు ఆ గుంతలను వదిలేసి వెళ్లిపోయారు. ప్రస్తుతం ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదు. జిల్లాస్థాయి రెవెన్యూ మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. సగం గుట్ట ప్రైవేటు భూమి సగం గుట్ట ప్రభుత్వ భూమి ఎలా మారింది. వ్యాపారస్తులు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు కొనసాగించి కోట్లు గడించి క్వారీ గుంతలు అలాగే వదిలేసి వెళ్లిపోయిన పట్టించుకునే నాధుడు లేడు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పలువురాళ్ల గుట్ట రహస్యం ఏమిటో విచారణ చేసి అక్రమంగా వ్యాపారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్వారీ గుంతలను పూడ్చేసి ఈ భూమి ప్రైవేటు ప్రభుత్వ భూమి ఎలా ఇలా మారిందో విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా...? అని అడిగారు.పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో నిష్ణాతులు కావాలన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు.టీవీ ,ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థులందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించాలన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగా చదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ రామాయంపేట మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ రామాయంపేట కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా యం.పీ 5 రైఫిల్, గ్లాక్ పిస్టల్ తో ఫైర్ చేసిన

## : పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

### -జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్




సిద్దిపేట్ మేజర్ న్యూస్...శిక్షణలో భాగంగా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్ లో పోలీస్ అధికారులకు 9 ఎం ఎం పిస్టల్, మరియు ఇతర వెపన్స్ తో ఫైరింగ్ చేశారు. జిల్లాలో ఉన్న పోలీస్ సిబ్బంది ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ వెపన్స్ తో ఫైరింగ్ చేశారు.మరియు ఫైరింగ్ చేస్తున్న అధికారుల సిబ్బంది యొక్క ఫైరింగ్ విధానాన్ని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుంది. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుంది. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల గురించి పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.పోలీసు విధుల నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణలో సాంకేతికత తోపాటు ఆయుధ పరిజ్ఞానం అవసరం ఉంటుంది అని తెలిపినారు, పోలీసు సిబ్బంది అందరూ ఫైరింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలన్నారు.ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని అభినందించి త్వరలో రివార్డు, అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఆర్ఐలు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్ అర్ఎస్ఐలు, రంజిత్, బాలకృష్ణ, సాయి చరణ్, నిరంజన్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేస్తూ ఫైరింగ్ ప్రాక్టీస్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్న అధికారులు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, సతీష్, పురుషోత్తం రెడ్డి, సుమన్ కుమార్, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు/ సిఐలు ఎస్ఐలు మరియు జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.